RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి194 పేజీలు 04 బుధవారం31డిసెంబర్ 2025

# అధికారులు స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి



మన సాక్షి గొంతుక డెస్క్ జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియాను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నామని వ్యాఖ్యానించారు. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలని దిశానిర్దేశం చేశారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి ప్రారంభించాలని నిర్దేశించారు. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలని సూచించారు.





## ఆర్థిక వేత్తలతో ప్రధాని మోడీ భేటీ

మన సాక్షి గొంతుక డెస్క్ రానున్న ఆర్థిక బడ్జెట్ కోసం ఆర్థిక వేత్తల, వివిధ రంగాల నిపుణుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం భేటీ నిర్వహించారు.మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం ఇంకా కొనసాగుతోందని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బెరీ, నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం, ఆయోగ్ ఇతర సభ్యులు , ఆర్థిక వేత్తలు, వివిధ రంగాల నిపుణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 202627 ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం ఉంది.

## రబీ సీజన్‌కు అవసరమైనంత యూరియా...




మన సాక్షి గొంతుక డెస్క్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన ఆదేశాల ప్రకారం అన్ని జిల్లాల్లో కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా జరుగుతోంది.మంత్రి సూచన మేరకు జేడీఏ, ఏడీఏలను జిల్లా ప్రత్యేక అధికారులుగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ నియమించడంతో వారు తమకి కేటాయించిన జిల్లాలలో పర్యటించి యూరియా సరఫరాలను పర్యవేక్షించనున్నారు. రబీ- 2025-26 సీజన్ (అక్టోబర్-మార్చి)కు గాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి వివిధ రకాల ఎరువులుగా మొత్తం 20.10 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా అందులో 10.40 లక్షల మెట్రిక్ టన్నులు మంజూరైనట్లు మంత్రి తుమ్మల తెలిపారు. రబీ సీజన్‌కు అవసరమైనంత యూరియా రాష్ట్రంలో పూర్తిగా అందుబాటులో ఉంది. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని భయాందోళనకు గురవకుండా అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని మంత్రి కోరారు.

## ఏఐని వాడటం ఒక పెద్ద మోసం




మన సాక్షి గొంతుక డెస్క్ ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేయడానికి ఏ ఐ ని వాడటం ఒక “పెద్ద మోసం” అని పశ్చిమ బెంగాల్‌లోని బంకురా జిల్లా బిర్సింగ్‌పూర్ వేదికగా జరిగిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివర్ణించారు. సాంకేతికత ముసుగులో అర్హులైన వేలాది మంది ఓటర్ల పేర్లను, ముఖ్యంగా తమ పార్టీ మద్దతుదారుల పేర్లను జాబితా నుండి తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ పద్ధతుల ద్వారా పారదర్శకత వస్తుందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇది విరుద్ధంగా పని చేస్తోందని ఆమె వాదించారు.ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైనదని పేర్కొన్న మమతా బెనర్జీ, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. “అర్హుడైన ఒక్క ఓటర్ పేరును అక్రమంగా తొలగించినా సహించేది లేదు” అని ఆమె హెచ్చరించారు

## జల ద్రోహానికి పాల్పడుతున్నాడు...



మన సాక్షి గొంతుక డెస్క్ గోదావరి బనకచర్లతో జల దోపిడికి ప్రయత్నం చేసిన ఏపీ తన నష్టాన్ని తగ్గించడం కోసం బనకచర్ల నుంచి నల్లమల సాగర్ మార్చుకుందని ఆరోపించారు. ఇవాళ తెలంగాణ భవన్?లో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. నల్లమలసాగర్ అక్రమ నిర్మాణానికి సూత్రధారి చంద్రబాబు, పాత్ర దారి రేవంత్ రెడ్డి అని, కత్తి చంద్రబాబుదైనా పొడిచేది మాత్రం రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి జల ద్రోహానికి పాల్పడుతున్నాడని ఆయన ముఖ్యమంత్రినా లేక చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లిస్తున్నాడా? అని నిలదీశాడు.

# కొండగట్టు లో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు







**మన సాక్షి గొంతుక/మల్యాల ప్రతినిధి ఎన్, శ్రీనివాస్**జగిత్యాల జిల్లా మల్యాల వ్యాప్తంగా ఘనంగా వైకుంఠ ఏకదశి వేడుకలు తెల్లవారుజాము నుంచే వైష్ణవాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయాలను తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శన భాగ్యం కలిగింది. కొండగట్టు లోస్వామివారికి కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా వేడుకలు ముక్కోటి ఏకాదశి సందర్భంగా జిల్లావ్యాప్తంగా అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తరద్వార దర్శనం కోసం వేకువజాము నుంచే ఆలయాల వద్ద భక్తులు బారులుతీరారు.కొండగట్టు లో వైకుంఠ ద్వారం ద్వారా దర్శనాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. వేకువజామున స్వామివారికి శాస్త్రోక్తంగా పూజ కైంకర్యాలతోపాటు అభిషేకం నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని, పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సామాన్యులతోపాటు ప్రముఖులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

# ఘనంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు



**స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, డిసెంబర్ 30, (మనసాక్షి గొంతుక) :**చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి మంగళవారం ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు వేదపండితులతో ఘనంగా నిర్వహించారు. ఏకాదశి వేడుకల సందర్భంగా స్వామివారు ప్రత్యేక అలంకరణతో దర్శనమిచ్చారు. దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కిరణ్మయి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు శ్రీమహా విష్ణువును దర్శించుకునేందుకు క్యూలైన్లలో బారులు తీరారు. మక్కోటి దేవతలు విష్ణుమూర్తిని దర్శించుకునే ఈ పవిత్రమైన రోజున ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల అపార నమ్మకం. భక్తులు గోవింద నామస్వరాలు పలుకుతూ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన డైరెక్టర్ డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, ఈవో బి లక్ష్మీ ప్రసన్న, సిబ్బంది మోహన్, ప్రధాన అర్చకులు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

**స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 30, (మనసాక్షి గొంతుక) :** యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ పిఎసిఎస్ సందర్శించి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పని తీరును స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూయూరియా యాప్ ద్వారా రైతులు తమకు సమీపంలోని ఏ అధికారిక ఎరువుల విక్రయ కేంద్రం నుండైనా యూరియాను సులభంగా బుక్ చేసుకునే సౌకర్యం కల్పించబడిందని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని తెలిపారు. మండల వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎరువుల డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పంట దశను బట్టి అవసరమైన సమయంలో మాత్రమే యూరియాను బుక్ చేసుకోవాలని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. జనగాం జిల్లా రాష్ట్రంలోనే యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో ముందంజలో ఉందని అన్నారు. కేవలం 8 రోజుల వ్యవధిలో (22 డిసెంబర్ 2025 నుంచి 30 డిసెంబర్ 2025 వరకు) జనగాం జిల్లాలో మొత్తం 70452 యూరియా సంచులు యాప్ ద్వారా బుక్ అయిందని తెలిపారు. యాప్ ద్వారా బుకింగ్ ఐడితో రైతు వచ్చిన వెంటనే యూరియా విక్రయ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, ఆర్డీవో డిఎస్ వెంకన్న, ఎవో చంద్రన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బొకేలు పుష్ప గుచ్చాలు శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపు




**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 30** నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు,శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా శీతాకాలన్ని దృష్టిలో పెట్టుకుని చలి నుంచి రక్షణ పొందే దుప్పట్లు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేద పిల్లలకు చలి నుంచి రక్షణగా , చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు



# మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 30** మెదక్ పట్టణంలోని హన్మంత్రావు కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మీ మరకత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు వైకుంఠ ఏకాదశి సందర్భంగా తన తల్లి గారితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. భక్తులతో కలిసి దర్శనం చేసుకుంటూ, ఆలయ నిర్వాహకులతో మాట్లాడారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రజలంతా శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలను జరుపుకోవాలని ఆయన కోరారు.

# కబడ్డీ క్రీడకారులకి ఆత్మీయ సన్మానం



**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కలనాగార్జున సాగర్** నియోజకవర్గంఅనుముల మండలం అమీర్ అలీఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నాగార్జునసాగర్ అనుముల మండల కేంద్రంలో హాలియా హనుమాన్ జిమ్ సెంటర్లో కబడ్డీ క్రీడాకారులను సన్మానించడం జరిగింది. తుళ్ల. ఉదయరాజు యాదవ్( సీనియర్ కబడ్డీ) గడ్డం. లోకేష్( సీనియర్ కబడ్డీ) కుందరపు .రాకేష్ యాదవ్ (జూనియర్ కబడ్డీ) తగుళ్ల. కార్తిక్ యాదవ్ (జూనియర్ కబడ్డీ) సింగం జోసఫ్ యాదవ్ (స్కూల్ గేమ్స్ అండర్ 17) విభాగంలో రాష్ట్రస్థాయిలో పాల్గొన్నందుకు అమిర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అమీర్ అలి మాట్లాడుతూ కబడ్డీ ఆట అంటే గ్రామిణ ప్రాంతంలో మాత్రమే కనబడేది గతంలో ఇప్పుడు దేశవ్యాప్తంగా కబడ్డీ ఆట ప్రాచుర్యం పొంది కబడ్డీ క్రీడాకారులకి కోచ్ లకి గౌరవప్రదమైన స్థానం కల్పించి భవిష్యత్ లో ఒలింపిక్ క్రీడ లో రాణించాలని కొరుకుంటూ శ్రమ మన ఆయుధం అయితే విజయం మన బానిస అవుతుంది ప్రతి క్రీడాకారులు గెలుపు కోసం ఆహార్నిషలు కష్టపడి తమ నైపుణ్యం తో రాణించాలని గెలుపు ఓటమి సహాజమే మన ప్రయత్నం అపకూడదు అన్నారు ఈ కార్యక్రమం లో అన్వరోద్దిన్ ఫైర్ కానిస్టేబుల్ గోవిందు యాదవ్ డాక్టర్ బహదూర్, రాము యాదవ్, ఇబ్రహీం, మహేష్ ,కార్తీక్, నాగరాజు, బాలు, నవీన్, రాజు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ కులం అధ్యక్షులు ఎనగందుల

# గంగాధర్ ఏకగ్రీవం ఎన్నిక



**జగిత్యాల జిల్లా డిసెంబర్ 30 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** గొల్లపెల్లి మండల కేంద్రంలో మంగళవారం నాయి బ్రాహ్మణ కుల సంఘ సభ్యులు నూతన కమిటీని ఎన్నుకున్నారు, నూతనంగా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా ఎనగందుల గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా ఎనగందుల లక్ష్మీరాజ్యం, ఉపాధ్యక్షులుగా ఎనగందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల అశోక్, సహాయ కార్యదర్శిగా ఎనగందుల రమేష్, ప్రచార కార్యదర్శిగా ఎలగందుల తిరుమలేష్, కోశాధికారిగా ఎలగందుల నాగరాజ్, ముఖ్య సలహాదారుగా ఎలగందుల శంకర్, ను సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం నూతనగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఎనగందుల గంగాధర్, మాట్లాడుతూ. మన కుల సంఘం అభివృద్ధికి మీ అందరి సహకారంతో ముందుకు సాగుతానని ఎలాంటి సమస్య అయినా సమన్వయంతో పరిష్కారం చేసుకోవడానికి ముందు ఉంటానని నా కుల సంఘ బంధువులకు నాకు ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించిన అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు, తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కుల సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలో

# శివ ప్రకాష్ ప్రత్యేక పూజలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలోని శ్రీ గోసగుండ్ల శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు శివ ప్రకాష్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివ ప్రకాష్ మాట్లాడుతూ స్వామివారి దీవెనలతో కాలనీవాసులు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలియజేశారు. ఫనిగిరి కాలనీ అధ్యక్షుడు అజయ్, ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి.. శివ ప్రకాష్ ను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, తోట శ్రీను, స్వామి, శ్రీను స్వామి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు రవి యాదవ్, కళ్యాణ్, ప్రవీణ్ కుమార్, గణేష్, గానీ, హరీష్, మహేష్, అసిఫ్, వల్లీ, రిషి గౌడ్ ఉన్నారు.

# కొల్చారం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 30** కొల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మరియు సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో యూరియా నిల్వలు గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉందని అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు జిల్లాకు 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ఇప్పటికే 12,673 యూరియా జిల్లాకు వచ్చి ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అక్టోబర్ నెల నుండి 28 డిసెంబర్ వరకు 7,3 43 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరగగా ఇంకా జిల్లాలో 5,146 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### రామకృష్ణాపూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన

# ఎస్సై..భూమేష్




మన సాక్షి గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ :రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో గత రెండు సంవత్సరాలు ఎస్సైగా విధులు నిర్వహించిన .రాజశేఖర్ బదిలీ చేస్తూ అతని స్థానంలో భూమేష్ ను నూతన ఎస్సైగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారిచేసారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై భూమేష్ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఎస్సై గా బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడ కూడ రాజిపడేదే లేదని, పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు.

# వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 30** జిల్లాలోని మున్సిపల్ మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక అధికారులు మున్సిపల్ కమిషనర్ తో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు. వార్డులలో నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించాలన్నారు.వార్డుల వారీగా తుది ఓటరు జాబితాలతో పాటు పోలింగ్ కేంద్రాలను కూడా ఖరారు చేసి జనవరి 10న ప్రకటించాలని ,ఆ ఆదేశాల్లో స్పష్టం చేసిందన్నారు ఈ నెల 30న మున్సిపాలిటీల వారీగా వివరాలు సరిచూసుకోవాలని, 31వ తేదీన వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాలు సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. జనవరి 1న పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాల ముసాయిదా ప్రకటించాలని స్పష్టం చేశారు. 5వ తేదీన మున్సిపల్ కమిషనర్లు రాజకీయ పార్టీల ప్రతినిధులతో, 6వ తేదీన జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని వివరించారు.10వ తేదీన పోలింగ్ స్టేషన్ల వారీగా ఫైనల్ ఓటర్ల జాబితాలు ప్రకటించాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నియోజకవర్గ మున్సిపల్ కమిషనర్స్ తదితరులు పాల్గొన్నారు



# భక్తుల ప్రత్యేక పూజలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ డిసెంబర్ 30: (రాజేష్ గౌడ్ గండేటి):** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి శ్రీ ఆంజనేయ ధ్యాన మందిరం ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు వేకువజాము నుంచే అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. దైవ దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఛైర్మన్ వద్దే లక్ష్మయ్య ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం అని చైర్మన్ చెప్పారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు పులిహోర ప్రసాదాన్ని అందజేశారు.



# ముదిరాజ్ సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు ఘన సన్మానం.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం**ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని వివిఎస్ఆర్ నగర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సర్పంచ్ గొడుగు రేణుక, కమలాకర్, మరియు వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వైభవంగా నిర్వహించారు.ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి వాకాటి శ్రీహరి ముదిరాజు, ఎంపీ ఈటల రాజేందర్ ముదిరాజ్, శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ముదిరాజు మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశర్ ముదిరాజ్, ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరై సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ముఖ్యంగా ముదిరాజ్ సంఘానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ముదిరాజ్ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పాల్వాయి అభివృద్ధికి నా వంతు సహకారం ఉంటుంది

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గ పరిధిలోని గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్వాయి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతి అలివేలు మంగా సమేత శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ, ఉప సర్పంచ్ మంచికంటి ప్రసాద్ కుమార్ మరియు వార్డు సభ్యుల సమక్షంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ నూతన పాలకవర్గాన్ని పాండన్న ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి మాట్లాడుతూ.. పాల్వాయి గ్రామ ప్రగతికి, ప్రజల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిలో భాగస్వామిని కావడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా తన సహాయ సహకారాలు కొనసాగుతాయని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా తనకు అవసరమైనప్పుడు గ్రామస్తుల మద్దతు, సహకారం కూడా ఉండాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ, ఉప సర్పంచ్ మంచికంటి ప్రసాద్ కుమార్,మాజీ సర్పంచ్ మణిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ రంగరాజు వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ వెంకటాపురం అచ్చాలు,దేవస్థాన చైర్మన్ మాచిన కొండల్ రెడ్డి,బైరెడ్డి విజయ,బైరెడ్డి రమేష్,మునుకుంట్ల ప్రతాప్ రెడ్డి, గ్రామ వార్డ్ మెంబర్లు గోగు రమేష్, కరుణాకర్ రెడ్డి,నల్లనందు కుమార్,కొంద్రపల్లి గిరి,గుర్రం సాయి,గిరి ఆంజనేయులు,కుంటి గొర్ల లింగయ్య,వెంకటాపురం కొండలు,వెంకటాపురం యాదయ్య,బుడిగ ఆంజనేయులు,సల్వాది ప్రభాకర్, నల్ల వెంకటయ్య మరియు పాల్వాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...



# రసులాబాద్ గ్రామంలో శ్రమదానం

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో మంగళవారం రోజు గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో 1 వార్డులో అంగన్వాడి బిల్డింగ్ దగ్గర బస్టాండ్ ఆవరణలో పోచమ్మ గుడి వద్ద శ్రమదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా డిపిఓ రవీందర్ రావు రావడం జరిగింది. అదేవిధంగా వారు మాట్లాడుతూ రసులాబాద్ గ్రామంలోని జిల్లా నుండి మొదటిగా శ్రమదానం చేస్తున్న సర్పంచ్ కి పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. గ్రామంలోని యువకులు ప్రజలు అందరూ స్వచ్ఛందంగా తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు మీ గ్రామం ఆదర్శ గ్రామంగా కావడానికి మా వంతు సహకారం అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మప్ప, ఎంపీఓ శ్రీనివాస్ వర్మ, పంచాయతీ కార్యదర్శి బాల్ నరసయ్య, ఉపసర్పంచ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు రాధిక, మల్లేశం, బౌధూర్, మంజుల, లక్ష్మి, శ్రీకాంత్, పరశు రాములు, ఆశ వర్కర్ సరూప, గ్రామ ప్రజలు, శ్రీనివాస్, ఐలేని, భాను, స్వామి, మహిపాల్, సంతోష్, అనిల్, నరేష్ , గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి యూరియా కొరత లేదు...



**మన సాక్షి గొంతుక /తొర్రూర్ డిసెంబర్ 30.** తొరూర్ మండలంలో యూరియా కొరత లేకుండా రైతులకు సరిపడా బస్తాలు అందుబాటులో ఉన్నాయని మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తాసిల్దార్ జి. శ్రీనివాస్ వెల్లడించారు, మండలంలో ప్రవేట్ షాపులతోపాటు పిఎసిఎస్ నిర్వహించే సెంటర్లలో కూడా సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంటుందని రైతులకు కావలసిన మేరకు వారి పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, వెంట తీసుకొని వెళ్లి యూరియాను సద్వినియోగం చేసుకోవచ్చని ఇక ముందు కూడా ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు, సాంకేతిక కారణాల వల్ల యాప్ పని చేయడం లేదని త్వరలోనే యాప్ అందుబాటులోకి వస్తుందని ప్రజలు యాప్ ద్వారానే బుక్ చేసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని వారు సూచించారు, అదేవిధంగా యూరియా బస్తాలు ఎమ్మార్పీ రేట్ కు మాత్రమే అందుబాటులో ఉంటుంది అని తెలిపారు. తొర్రూర్ మండలానికి 100 టన్నుల యూరియా అవసరముందని ఉన్నత అధికారులకు విన్నవించడం జరిగిందని వారు కూడా సానుకూలంగా స్పందించి ఇకముందు కూడా యూరియా కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామ్ నర్సయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ట్రాన్స్ జెండర్స్ కు నైపుణ్యతలో శిక్షణ పొందినవారికి

# స్వయం ఉపాధి

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 30** జిల్లాలోగల లింగ మార్పిడి (ట్రాన్స్ జెండర్స్) గల వ్యక్తులకు మాత్రమే తెలియజేయునదేమనగా, 2025-28 ఆర్థిక సంవత్సరమునకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ద్వారా 18 సంవత్సరముల నుండి 55 సం.ల మధ్య వయస్సు కలిగి ఉండి ప్రభుత్వము ద్వారా అందించిన ఏదైనా శిక్షణా కార్యక్రమాలలో శిక్షణ పొందిన వారికి మరియు స్వయం ఉపాధి నిమిత్తం చిన్న పాటి చిరు వ్యాపారు నెలకొల్పబోయే లింగ మార్పిడి (ట్రాన్స్ జెండర్స్) గల వ్యక్తులకు రూ. 75,000/- లకు మించకుండా 100% సబ్సిడీ రూపేనా మంజూరుచేయుటకు ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి మార్గదర్శకాలు జారీచేయడమైనది

కావున 18 సంవత్సరముల నుండి 55 సం.ల వయస్సు కలిగిన లింగ మార్పిడి (ట్రాన్స్ జెండర్స్) గల వ్యక్తులు ఇట్టి పత్రికా ప్రకటన వెలువడిన తేది నుండి 10 రోజుల లోపు లోపు సంబందిత అన్ని ధ్రువపత్రములతో జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, రూం నం. %ఖీ%-25, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, మెదక్ నందు దరఖాస్తు చేసుకోగలరుఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, మెదక్ గారిని అన్ని కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరని తెలియజేయడమైనదనీ జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు

### ఆర్య వైశ్య ప్రజాప్రతినిధులకు

# ఘన సన్మానం...



**మన సాక్షి గొంతుక /తొర్రూరు డిసెంబర్ 30.** స్థానిక ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన ఆర్య వైశ్య ప్రజాప్రతినిధులకు మంగళవారం వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. మండలంలోని సోమవారం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కొమరవెల్లి లింగమూర్తి, చీకటాయపాలెం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన చిదిరాల కృష్ణమూర్తి, వెంకటాపురం గ్రామ వార్డు సభ్యులు ఎన్నికైన చకిలేల శోభన్ కుమార్ ను వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, కోశాధికారి గోపారపు నిరంజన్, తదితరులు శాలువాలు కప్పి నూతన పెన్నులను బహుకరించి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన మీరు ప్రజాసేవ చేయాలని గ్రామంలో అభివృద్ధి చేస్తూ మంచి నాయకులుగా గుర్తింపు పొందాలని అన్నారు, భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్, వాసవి క్లబ్ వైస్ గవర్నర్ గోపారపు రామా ఉపేందర్, వాసవి సీనియర్ సిటిజన్స్ కపుల్స్ క్లబ్ అధ్యక్షులు బిజ్జాల వెంకటరమణ, ప్రతాపని వెంకటేశ్వర్లు, తాటికొండ సదాశివరావు, వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు కొమరవెల్లి వెంకటేష్, వాసవి వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు దారం గాయత్రి , దామేర సరేశ్ , మహంకాళి వెంకటేశ్వర్లు ,చౌదారపు రాము, చిదిరాల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో

# సర్పంచ్‌లకు ప్రత్యేక గౌరవం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో మునింఖాని గూడెం గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి రాజు మరియు ములకలపల్లి గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి లింగస్వామి లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దర్వేశపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం సమీపంలోని సదాశివ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవ, సంక్షేమ కార్యక్రమాల అమలులో సర్పంచ్‌లు చేస్తున్న కృషిని గుర్తించి శాలువాలతో సత్కరించి అభినందించారు. గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్య అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం సర్పంచ్‌లు తీసుకుంటున్న చర్యలను సంఘ నాయకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచిన ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు మరింత బాధ్యతతో పనిచేస్తామని తెలిపారు. ఇలాంటి సన్మానాలు ప్రజాసేవలో ముందుకు సాగేందుకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మండల జిల్లా రాష్ట్ర కుమ్మరి సంఘం నాయకులందరూ పాల్గొన్నారు



### దశరథ మెమోరియల్ ఫౌండేషన్

# గణిత టాలెంట్ టెస్ట్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు** గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభనల్లగొండ డివిజన్ స్థాయిలో దశరథ మెమోరియల్ ఫౌండేషన్ పరీక్షలో ఘన విజయం సాధించారు. ఈ పోటీలలో మారపాక ఉమా రెండవ స్థానం, దొండేటి ట్రినైనీ మూడవ స్థానం, మల్లోజి దీక్షిత నాలుగో స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. 30 మార్కులకు గాను ఉమా, ట్రినైనీ చెరో 26 మార్కులు, దీక్షిత 25 మార్కులు సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇబ్రహీం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం. విజయలక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ప్రోత్సహించారు.



# నందుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 30:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందిపల్లి గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దేశపగా నరసింహ ఆధ్వర్యంలో... ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి.. గ్రామ ప్రజలకు వివిధ వైద్యాల పట్ల ఉచితంగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచ్ నరసింహ మాట్లాడుతూ... గ్రామంలో జరుగుతున్న వాతావరణం బట్టి.. హెల్త్ క్యాంపు నిర్వహించినట్టుగా తెలియజేస్తూ గ్రామ ప్రజలు ముందు జాగ్రత్తగా చిన్న పిల్లలను మరియు వయసు పైబడిన వారిని వృద్ధులను ఈ యొక్క చలికాలంలో చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలందరికీ నరసింహ విజ్ఞప్తి చేయడం జరిగింది




# పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:** కళ్ళెం హైస్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయులు యాదగిరి అధ్యక్షతన 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాత,దళితరత్న అవార్డు గ్రహీత మబ్బు పరశురామ్ సూచన మేరకు స్టడీ మెటీరియల్ జై భీమ్ ఫౌండేషన్-కళ్ళెం ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, గ్రామానికి,కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని,అలాగే అధిక మార్కులు సాధించిన విద్యార్థికి ఉన్నత విద్య కొరకు రూ.5 వేలు ప్రోత్సాహకంగా పరశురామ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మబ్బు విజయ్,ఉపాధ్యక్షుడు మబ్బు రావణ్,ఉప సర్పంచ్ ఆరె సంపత్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు,వార్డు మెంబర్ మబ్బు క్రాంతి కుమార్,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మబ్బు కన్నయ్య,వార్డు సభ్యులు మబ్బు కళమ్మ సత్తయ్య, కొత్తపేట బాలమణి భాస్కర్, యువజన నాయకులు నక్కీర్త మహేష్,అజయ్,అనిల్,కన్నా, నవీన్, మహేందర్, చరణ్,యేసు మరియు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,ఫౌండేషన్ సభ్యులు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొని స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నూతన సర్పంచిని సన్మానించిన అనిత రెడ్డి



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 30:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల్ గ్రామానికి చెందిన చెంపంగి ప్రవీణ్.. గ్రామ సర్పంచ్ గా గెల్పొందడంతో.. మాజీ జెడ్పి చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనిత రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ ని శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే ఆదర్శంగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల స్థాయి ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు

# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి.




**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 30** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్%-%12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ. డి.వి. శ్రీనివాస రావు అధికారులను ఆదేశించారుఆపరేషన్ స్మైల్%-%12 కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రమాదకరమైన ప్రాంతాల్లో పని చేస్తున్న పిల్లలను, తప్పిపోయిన పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పట్టుబడిన పిల్లలను వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని, అనాథ పిల్లలను కేర్ హోమ్‌లకు తరలించే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రతి ఏటా జనవరి 1 నుండి జనవరి 31 వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్. మహేందర్, ఆర్డీఓ జయచంద్ర రెడ్డి, జిల్లా డీడబ్ల్యూఓ హైమావతి, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి ఉప్పలయ్య, లేబర్ డిపార్ట్మెంట్ డీసీపీవో సత్యేంద్ర ప్రసాద్, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**మన సాక్షి గొంతుక కొమురవెల్లి:** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపును తేదీ 30 డిసెంబర్ 2025 మంగళవారం రోజు చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి. 49 రోజుల హుండీ లెక్కింపులో ఆదాయం నగదు 1,15,42,056/- రూపాయలు, మిశ్రమ బంగారం 60 గ్రాములు, మిశ్రమ వెండి 5 కిలోల 500 గ్రాములు, విదేశీ కరెన్సీ 50 లు గా సమకూరాయి. హుండీ లెక్కింపు లో లలిత సేవ సమితి సేవ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి వెంకటేష్, పి విజయలక్ష్మి ఇన్స్పెక్టర్ దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్, సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఫెస్టివల్ కమిటీ సభ్యులు గంగం నర్సింహా రెడ్డి, సార్ల లింగం, చిగిరి కొమురయ్య, బొచ్చు ఎల్లయ్య, గొరిగే రవి, ఎన్ సత్యనారాయణ, వి వరలక్ష్మి, నాగరాజు, ఏ మల్లేశం, పి మహేష్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, స్వర్ణకారుడు నర్సింహాచారి, ఎస్బిఐ బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### నెమలి ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

# కేంసారం రూప...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 30** హైదరాబాద్ బిజెపి మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నెమలి ఆనంద్ ని బాలనగర్ బిజెపి మహిళ మోర్చా నాయకురాలు కేంసారం రూప మర్యాదపూర్వకంగా కలిసి మొదట శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంసారం రూప మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అధికారం తీసుకువచ్చే అంతవరకు నిర్విరామ కృషి చేయాలని నగరవ్యాప్తంగా ప్రతి కార్పోరేటర్ స్థానాన్ని కైవసం చేసుకునే దిశగా ముందుకు సాగాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నెమలి బంటి కేంసారం స్వప్న ముఖేష్ శ్రీరామ్ గంగ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులను సన్మానించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 30:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండల శాఖ అధ్యక్షులు టీ. యదీష్ ఆధ్వర్యంలో మన మండల పరిధిలోని నూతనంగా ఏనికైన్న సర్పంచులకు, ఉప సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమన్ని కుండే వెంకటేష్ ఫ్రామ్ హౌస్ లో ఏర్పాటు చేయనైనది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి గా మన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విషవేశ్వర్ రెడ్డి :కొండా విషవేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నూతనంగా గెలుపు పొందిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులుకీ సన్మానీచడం జరిగింది, ఎంపీ మాట్లాడు గ్రామ పంచాయతీలు నడుస్తున్నాయి అంటే కేంద్రం ప్రభుత్వం నిధులులతోని గ్రామ పంచాయతీలు నడుస్తుంనై అన్ని చెప్పడం జరిగింది కేంద్రప్రభుత్వం ప్రతి చిన్న గ్రామ పంచాయతీకీ 25 00000 లక్షల రూపాయలు మరియు పెద్ద గ్రామ పంచాయతీలకు 50,00000 లక్షల రూపాయల నుండి 1కోటి రూపాయలవరకు వచ్చే కొత్త సమసరం నుండి విడుదల ఐఏ అవకాశం ఉంది అన్ని చెప్పడం జరిగింది అనంతరం గ్రామ వారిగా వారి వారి అభిప్రాయలను అడిగి తెలుసుకోవడం జరిగింది జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి మరియు బీజేపీ జాతీయ నాయకులు బస్వా పాపయ్య గౌడ్ , రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్ ,మండల ఎన్నికల కన్వీనర్ కాసుల అనంతయ్య , మిద్దె సుదర్శన్ రెడ్డి అయిల యాదయ్య, జిల్లా కౌన్సులర్ మెంబర్ మాధవ చారి కుండే వెంకటేష్ దెశ్యనాయక్ సుదర్శన్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శిలు బూత్తుల ఉపేందర్గారు శ్రవణ్ మరియు డబిల్ గూడ గ్రామ సర్పంచ్ యాదమ్మా యాదయ్య తుమ్మలూరు గ్రామ సర్పంచ్ అండాలు కృష్ణ గోల్లూరు గ్రామ సర్పంచ్ దార నర్సింహ పెద్దమ్మ తండా గ్రామ సర్పంచ్ రవి నాయక్ బీజేపీ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, మండల నాయకులు ప్రస్తుత మరియు మాజీ ప్రజా ప్రతినితులు, గ్రామ బూత్ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు పాలుగోన్నారు

# బీసీ విద్యార్థులారా..... ఉద్యమాలకు ఊపిరిలూదండి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 30** హైదరాబాద్ రాష్ట్రంలోని బీసీ విద్యార్థులందరూ... ఉద్యమాలకు సిద్ధం కావాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.మంగళవారం నాడు ఆయన హైదరాబాదులోని హిమాయత్ నగర్ లోగల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో....జనాభాలో 56% బీసీలు ఉండాలని సాక్షాత్తు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటించినప్పటికీ, అదే దామషాలో బీసీలకు న్యాయం జరుగుతోందా అని, చట్టసభల్లోను మరియు విద్యా, అలాగే ఉద్యోగుల ప్రమోషన్లలో మన ముందు తరాల వారు తీవ్రగా నష్టపోయి ఉన్నారని అదృష్టవశాత్తు ఈ మధ్యకాలంలో అస్తిత్వ ఉద్యమాలు రాష్ట్రంలోనూ దేశంలోనూ ఉద్యమిస్తున్న ఈ తరుణంలో విద్యార్థులు ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులే కీలకమని వారి త్యాగాల పునాదుల మీదనే తెలంగాణ ఏర్పాటయ్యిందని విషయాన్ని బీసీ విద్యార్థులు అవగాహన చేసుకోవాలని ఇలాంటి ప్రాణ త్యాగాలకు సిద్ధపడవద్దని ఉద్యమాల ద్వారానే బీసీల రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లోనూ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ సాధించేందుకు సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు రాజకీయంగా రిజర్వేషన్ కల్పిస్తామని హామీలు ఇచ్చి బీసీల ఓట్లతో గద్దె ఎక్కిన వారు అధికారం పొందగానే వారి విషయాన్ని మర్చిపోతున్నారని కాబట్టి రానున్న స్థానిక ఎంపీటీసీ జడ్పిటిసి మరియు మునిసిపల్ ఎన్నికల్లో అన్ని జనరల్ స్థానాల్లో బీసీలు పోటీ చేయాలని 56% తగ్గకుండా బీసీలు రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో గెలుపొందాలని అందుకు అన్ని బీసీ సంఘాలను కలుపుకొని ముందు కొనసాగాలని ఆయన సందర్భంగా విజ్ఞప్తి చేశారు విద్యార్థులు యువకులు రాజకీయాల్లోకి రావాలని తద్వారా అవినీతి లేని, నీతివంతమైన పరిపాలన ప్రజలకు అందించవచ్చు అని ఆయన సూచించారు.

### తండ్రిపై కత్తితో దాడి చేసిన కుమారుడికి

# 7 సంవత్సరాల జైలు శిక్ష



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 30** చిన్న చింతకుంట గ్రామానికి చెందిన దశరథ్ అనే వ్యక్తికి నలుగురు సంతానం ు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమారుడు నాగరాజుకు సుమారు 17 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అయితే అతని వేధింపులు భరించలేక వివాహమైన రెండేళ్లకే భార్య తన కుమారుడిని తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయింది. అనంతరం 8 సంవత్సరాల తరువాత రెండవ వివాహం చేసుకోగా, ఆ భార్య కూడా వేధింపులు తట్టుకోలేక వారం రోజుల్లోనే పుట్టింటికి వెళ్లిపోయింది.ఆ తరువాత నాగరాజు నర్సాపూర్‌లో గది అద్దెకు తీసుకొని టైలరింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో తండ్రికి ఉన్న 3 ఎకరాల వ్యవసాయ భూమిని తనకు పంచాలని తల్లిదండ్రులతో తరచూ గొడవపడేవాడు. చిన్న కుమారుడు శేఖర్ వివాహం అయిన తరువాత ఆస్తి పంచుతామని తల్లిదండ్రులు పెద్దల సమక్షంలో చెప్పినప్పటికీ, నాగరాజు వినకుండా ఆస్తి పంపకాల విషయమై పలుమార్లు గొడవలకు దిగాడు.ఈ నేపథ్యంలో ఒక రోజు తల్లి స్వరూప కుమార్తె ఇంటికి వెళ్లిన సమయంలో నాగరాజు వచ్చి తన తండ్రి దశరథ్‌తో తీవ్రంగా గొడవపడి కత్తితో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన దశరథ్‌ను గ్రామస్థులు వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనపై నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ లింగం కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి సాక్ష్యాలను సేకరించారు. అనంతరం ప్రస్తుత దర్యాప్తు అధికారి రంజిత్ రెడ్డి గారు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు.పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి సుభావల్లి గారు నిందితుడు నాగరాజుకు 7 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.పబ్లిక్ ప్రాస్యూటర్ వెంకటేషం, లైసోనింగ్ ఆఫీసర్ ఎస్సై విట్టల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ హరిబాబు ఈ కేసులో సహకరించారు.శిక్ష పడడం లో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు

# కష్టాల్లో కార్యకర్తలకు అండగా ఉంటాం..

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన గ్రామ శాఖ అధ్యక్షుడు కాన్రాజ్ రవీందర్



**మన సాక్షిగొంతుక ప్రతినిది బచ్చన్నపేట మండలం** కార్యకర్తల కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని,అండగా ఉంటుందని నక్క వాని గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు కాన్రాజ్ రవీందర్ అన్నారు. నక్కవాని గూడెం కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ మెంబర్ తుర్కపల్లి శ్రీను నానమ్మ తుర్కపల్లి శివమ్మ మృతి చెందడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థిక సహాయం అందించారు. రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డితో చరవాణిలో మాట్లాడిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలను కష్టాలలో కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, జనగామ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో నాయకులకు అందుబాటులో ఉంటామని, వారికి మనో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఓబిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, అమృత రెడ్డి, కొండయ్య, బొట్టు గణపతి, తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక

బుధవారం31డిసెంబర్ 2025

## కెసిఆర్ ని కలిసి అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన...జి విజయ్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 30 హైదరాబాద్ నంది నగర్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ని కలిసిన..కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్.. జి విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. కెసిఆర్ కి అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు కెసిఆర్ ఎంతో ఆప్యాయతగా బిసి బిడ్డ రాబోయే రోజుల్లో నీకు మంచి భవిష్యత్తు ఉంది ప్రజల్లోనే ఉండాలని చెప్పారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు స్థితిగతులు రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి.



మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ : ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంలో పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో పాఠ్యాంశాలు బోధించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రీ ప్రైమరీ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ హక్కుల సంఘం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 30:)రంగారెడ్డి జిల్లా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ సంగీతకి మెమరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదయ్య మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థలలో, 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఆర్థిక,సామాజిక రంగాలలో ఆయా సామాజిక తరగతులకు మేలు జరిగే విధంగా కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రానున్న స్థానిక సంస్థల ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ మరియు సొసైటీ ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పిస్తూ చేసే చట్టాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి 8నెలలు గడుస్తుంది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని9వ షెడ్యూల్లో చేర్చుకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. బీసీలకు 42% చేసిన చట్టాన్ని సందర్భంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ చట్టాన్ని గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తాము అలాగే ప్రధాన మంత్రి అపాయింట్మెంట్ ఆర్డర్ రాగానే తెలంగాణ శాసనసభ్యులను, అన్ని రాజకీయ పార్టీలను, అన్ని బీసీ సంఘాలను కలిసి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధానమంత్రి తో చర్చించి రిజర్వేషన్ల చట్టం ఆమోదానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ఇంతవరకు ఆ ప్రయత్నం చేయలేదు బీసీ రిజర్వేషన్లు అమలు జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో కేంద్ర ప్రభుత్వం చేర్చాలి. ఈ ప్రక్రియ జరగకుండా బీసీ ల కు 42% రిజర్వేషన్లు అమలు జరుగవు. కావున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ముఖ్యమంత్రి 42% రిజర్వేషన్ అమలుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య, మారబోయిన నరేందర్,తవిటి చంద్రయ్య, రాపోలు రమేష్, బి. రామచంద్రయ్య, సూరంగంటి రంజిత్ కుమార్, కే. రాములు



## వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి

మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా : జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీ లతో కలిసి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు. వార్డులలో నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించాలని, పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించి ఉండకుండా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. జనవరి 1, 2026 నాడు పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా జాబితా తయారు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల పనులను త్వరగా పూర్తి చేయాలని, వేసవిలో త్రాగునీటికి సమస్య రాకుండా నిరంతరం ప్రతి నివాసానికి త్రాగునీరు అందించేందుకు ముందస్తు కార్యచరణ రూపొందించాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని, సంబంధిత అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ సీత,లక్ష్మణా మరియు భక్తా ఆంజనేయ సమేత శ్రీ కోదండ రామాలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త శ్రీ ఠాగూర్ కాళీ మహేశ్వర సింగ్ ఆధ్వర్యంలో దేవాలయంలో స్వామివారికి అభిషేకములు,అలంకరణ,లక్ష తులసి పుష్పార్చనలు మరియు ఉత్తర ద్వారా దర్శనాలు అంగరంగ మహా వైభవముగా ఆలయ పూజారి ప్రవీణ్ ఆచార్య నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఠాగూర్ కాళీ మహేశ్వర సింగ్ మరియు కుటుబసభ్యులు, సందీప్ ఠాకూర్,గ్రామ సర్పంచ్ బొల్లా సంపత్ యాదవ్,మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, నాగేందర్,సంపత్,బాల్నే నరేష్ గౌడ్,బన్నీ,దామెర రమేష్ మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు



## రవీంద్ర భారతి లో నూతన సర్పంచ్ కి ఘన సన్మానం

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన బండారి లింగం ముదిరాజ్ నూతనంగా గెలుపొందిన సందర్భంగా.. ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో బండారి లింగం ముదిరాజ్ కు ఘన సన్మానం ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలి. జ్ఞానేశ్వర్

హైదరాబాద్ రవీంద్రభారతి వేదిక గా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన బండారి లింగం ముదిరాజ్ కి ఘన సన్మానం చేశారు ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖులు వాకిటి శ్రీహరి, ఈటెల రాజేందర్, కాసాని జ్ఞానేశ్వర్, బండ ప్రకాష్, కాసాని వీరేష్ పాల్గొన్నారు.

ఇక కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి ప్రజాప్రతినిధులు సంఘ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు ప్రజాసేవతో ఆయా రంగాలలో తమ సత్తా చాటి ప్రజల మనసు గెలుచుకోవాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కృషి చేయాలని ఆయన సూచించారు



## నట్టల నివారణ మందు పంపిణీ

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిన్నబోయిన రేఖ,ఉపసర్పంచ్ కొండబోయిన రాజు యాదవ్ మరియు వార్డు సభ్యులు బండ ప్రభాకర్,బైరి కావేరి, ఆత్మకూరి కిషన్,గొర్ల కాపర్ల సంఘం అధ్యక్షుడు బంద్రు యాదగిరి,పాల కేంద్రం డైరెక్టర్ బైరీ కిషన్,పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మరియు పశువైద్య సిబ్బంది కనకరాజు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి ఎన్పీడీసీఎల్ కట్టుబడి ఉంది



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ/హన్మకొండ: విద్యుత్ శాఖలో విధి నిర్వహణ అనేది అత్యంత ప్రమాదంతో కూడుకున్నదని, అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసే ఉద్యోగుల సంక్షేమం కోసం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఎల్లప్పుడూ ముందుంటుందని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు.మంగళవారం హన్మకొండ నక్కలగుట్ట లోని కార్పొరేట్ కార్యాలయంలో ఇటీవల విధి నిర్వహణలో మరణించిన జనగాం సర్కిల్, రఘునాథపల్లి సబ్ డివిజన్ , నర్మెట్ట సెక్షన్ లో పనిచేసిన బానోత్ రవి అన్ మ్యాన్డ్ వర్కర్ భార్య బానోత్ నీల కు న్యూఇండియా ఎస్యూరెన్సు కంపెనీ తరపున రూపాయలు 20 లక్షలు,ఎన్పీడీసీఎల్ కంపెనీ నుండి రూపాయలు 5 లక్షల చెక్కును సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు అండగా నిలబడేందుకు కోటి రూపాయల ప్రమాద బీమా, అన్ మ్యాన్డ్ వర్కర్ లకు 20 లక్షల ప్రమాద బీమా కల్పించామని చెప్పారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,క్షేత్రస్థాయిలో భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఎల్సీ యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని ఈ సందర్బంగా వివరించారు. ఎస్టీ అసోసియేషన్ నాయకులు బానోత్ రవి భార్య నీలకు ఉద్యోగం కల్పించాలని సీఎండీ కి విన్నవించుకున్నారు. సీఎండీ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి.మోహన్ రావు,వి.తిరుపతి రెడ్డి, టి.మధుసూదన్,సి.ప్రభాకర్ , సి.ఈ లు కె.రాజు చౌహాన్, జయవంత్ రావు చౌహాన్ , జనగాం ఎస్ఈ చెరుకు సంపత్ రెడ్డి ,డిఈ జనగాం లక్ష్మి నారాయణ రెడ్డి, ఏ.డీఈ రఘునాథపల్లి సుధాకర్,ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందా రాథోడ్,టిజిఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు హర్జి జాటోత్,ప్రధాన కార్యదర్శి అజ్మీరా శ్రీరామ్ నాయక్,జనగాం జిల్లా అధ్యక్షులు బి.బాలు నాయక్ , సెక్రటరీ బి.చంద్ర భాను నాయక్,రాంధన్ నాయక్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముక్తి ప్రదాయకమైన ముక్కోటి ఏకాదశి





**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ** :జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి.దేవాలయంలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారలకు ప్రాతఃకాల సుప్రభాత సేవతో ప్రారంభమై అష్టోత్తర శతనామార్చనలు,విశేష ఆరాధనలు,శాత్తుమురై సేవాకాలం నిర్వహించారు.శ్రీ అభయాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకాలు జరిపారు.భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారలను దర్శించుకున్నారు.అర్చకులు తీర్థ ప్రసాద వితరణతో పాటుగా మహాదాశీర్వచనం అందించారు.అనంతరం జనగామ భక్తబృంధం వారిచే సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ,పదకొండుసార్లు హనుమాన్ ఛాలీసా పారాయణం,భజనలు, కీర్తలను జరిపారు.ఈ సందర్భంగా ప్రధానార్చకులు మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి ముక్తి ప్రదాయకమైనదని,ఈ రోజున భగవానుడు వైకుంఠ ద్వారాలు తెరచి భక్తులను అనుగ్రహిస్తాడని,నేడు భగవత్ ఆరాధనతో సమస్త పాపాలు తొలిగి అనంత పుణ్య ఫలితాలు లభిస్తాయని అన్నారు.ధర్మ ప్రచారంలో తమవంతు బాధ్యతగా జనగామ భక్తబృంధం దేవాలయాల్లో సామూహిక స్తోత్ర పారాయణ కార్యక్రమాలు చేపట్టడం,మహిళల్లో ఆధ్యాత్మిక చైతన్యానికి భక్తబృంధం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భక్తబృంధం నిర్వాహకులు పజ్జూరి శారద మాట్లాడుతూ మహిళా సాధికార శక్తికి, ఆధ్యాత్మిక భక్తికి,శాశ్వత ముక్తికి నిత్యం భగవంతుడి ఆరాధన ఎంతో అవసరం అని,దైనందిన జీవితంలో కనీస ధర్మంగా చేయవలసిన స్తోత్ర పారాయణాలు తప్పకుండా నేర్చుకోవాలని,మహిళల్లో ధార్మిక చైతన్యం నింపడానికి, సనాతన వైదిక సంస్కృతులను,దేశభక్తిని ప్రచారం చేయడం కోసం మహిళలకు స్తోత్రాలు నేర్పిస్తూ దేవాలయాల్లో సామూహిక స్తోత్ర పారాయణాలు చేపడుతున్నట్లు తెలిపారు.అంతేకాకుండా సామూహిక పారాయణ శక్తితో మనలో దైవత్వ శక్తి ఉత్తేజితమౌతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గజ్జెల నర్సిరెడ్డి,యెలసాని కృష్ణమూర్తి,తూముకుంట్ల ఉమాకర్ రెడ్డి,రాంబాబు, కందాడి యాదగిరి,సిద్దిరెడ్డి, పజ్జూరి శారద,మాదారపు కల్పన,ఎ.రమ్య,వై.రాధిక,పి.రమాదేవి,వై.లతా శ్రీ,కె.వినోద, ఆర్.మల్లేశ్వరి,బి.పద్మ,ఎం. జీవన,మాతృశక్తి సభ్యులు గజ్జెల అలివేలు,జక్క జ్యోతి, శ్రీవాణి,యెలసాని నాగమణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల సమస్యలపై గొంతెత్తిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్



**గోదావరిఖని పట్టణం. మన సాక్షి. గొంతుక.** గోదావరిఖని ఎమ్మెల్యేమున్సిపల్ కార్పొరేషన్ ఏరియా కలిసి కృతజ్ఞతలు తెలిపిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ప్రతినిధులుప్రభుత్వం విశ్వకర్మలను ఆదుకోవాలివృత్తులు కోల్పోయి, ఉపాధి లేక, దినదినం ఆర్థికంగా చితికిపోయి, అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న విశ్వబ్రాహ్మణ జాతి సమస్యలను అసెంబ్లీ వేదికగా మాట్లాడిన ఎమ్మెల్యే మఖన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని మణికొండలోని వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ప్రతినిధులు.ప్రపంచీకరణ, కార్పొరేటీకరణతో సమూలంగా వృత్తిని కోల్పోయి దినసరి కూలీలుగా మారి, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఆత్మహత్యలకు పాల్పడుతున్న కమ్యూనిటీగా విశ్వకర్మలు అరిగోసలు పడుతున్నారని, సుదీర్ఘ పాదయాత్రలో గ్రామాల్లో విశ్వబ్రాహ్మణుల దీన స్థితిని ప్రభుత్వం, అన్ని రాజకీయ పార్టీల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశామని, ఇటువంటి దశలో అసెంబ్లీలో తమ సమస్యల గురించి ప్రస్తావన తీసుకొచ్చి మా కన్నీళ్లను ప్రభుత్వం దృష్టికి ఎలుగెత్తి చాటిన మకన్ సింగ్ రాజ్ ఠాకూర్ జాతి సర్వదా రుణపడి ఉంటుందని విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్ విశ్వనాథుల పుష్పగిరి తెలియజేశారు.అనంతరం మఖన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి విశ్వకర్మ కుటుంబాలతో కలిసి పెరిగిన వాడినని, వారి సమస్యలు మూలం నుంచి తెలుసని, బాల్యంలో కొలిమి చుట్టూ, వడ్లలోల్లదాతి చుట్టు ఆడుకున్న రోజుల్ని మర్చిపోలేనని, నిత్యం పట్టెడపై బంగారం సాన పెడుతున్న శబ్దం ఇంకా చెవుల్లోనే మారుమోగుతుందని, అలా ఒక వెలుగు వెలిగిన విశ్వబ్రాహ్మణ జాతి నేడు కార్పొరేటీకరణతో కునారిల్లిపోతున్నదని, ఆ ఆవేదనతోనే విశ్వబ్రాహ్మణుల గురించి మాట్లాడానని తెలిపారు. సభానంతరం ముఖ్యమంత్రిగారితో మాట్లాడానని, వారు ఈ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారని అన్నారు.ఈ కార్యక్రమంలో మారెళ్ళ దైవజ్ఞ పరమేష్ గురూజీ, గజ్జెల శ్రీనివాస్ చారి, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండోజు ప్రవీణ్ కుమార్, గంగా భవాని, యువజన విభాగం అధ్యక్షులు మునిగంటి త్రినాథ్ చారి, అందోజు గణేష్ చారి, నిర్మల్ జిల్లా కన్వీనర్ దోనోజు అభిలాష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు ఘన సన్మానం



**మన సాక్షి గొంతుక/బచ్చన్నపేట** :ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని వివిఎస్ఆర్ నగర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్ మరియు వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వైభవంగా నిర్వహించారు.ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి వాకాటి శ్రీహరి ముదిరాజు, ఎంపీ ఈటల రాజేందర్ ముదిరాజ్, శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ముదిరాజు మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశర్ ముదిరాజ్, ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరై సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ముఖ్యంగా ముదిరాజ్ సంఘానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ముదిరాజ్ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# అడవికి నిప్పు వ్యక్తి రిమాండ్

**అటవీ భూమికి నిప్పు పెడితే కఠిన చర్యలు తప్పవు**

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి డిసెంబర్ 30** అడవికి నిప్పు పెట్టి భూమిని ఆక్రమించాలని చూసిన వ్యక్తికి కోటు రిమాండ్ విధించింది ఈ సంఘటన హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని గంగాపూర్ తాండ లో జరిగింది మూడవ వెంకట్ అనే వ్యక్తి అడవికి నిప్పు పెట్టి సాగు చేయాలని ప్రయత్నించాడు అతడిని పాతూర్ శిక్షణ అటవీ అధికారులు అరెస్టు చేయగా కోర్టు రిమాండ్ విధించింది అయితే అటవీ భూమికి నిప్పు పెట్టిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని అటవీ అధికారులు హెచ్చరించారు

# ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు





**జగిత్యాల జిల్లా మన సాక్షి గొంతుక డిసెంబర్ 30 (గంగాధర మధుసూదన్)** జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్. కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలి

**స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 30, (మనసాక్షి గొంతుక)**:రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేసేలా ప్రతీ కార్యకర్త సైనికులవలె పని చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్లు గ్రామాలలో 23వేల జనాభాతో నూతనంగా ఏర్పడ్డ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని అన్నారు. రాజకీయ జన్మనిచ్చిన కడియం శ్రీహరి నియోజకవర్గానికి ఒరగబెట్టింది ఏమీలేదని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ టికెట్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి తనకు తానే రాజకీయ సమాధి కట్టుకున్నాడని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం ఘణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు. నియోజకవర్గంలో రిజర్వాయర్, ఫ్లై ఓవర్, అండర్ బ్రిడ్జి, సిసి రోడ్లు, ఫైర్ స్టేషన్, ఇండోర్ స్టేడియం, బంజారా భవన్, గాంధీ చౌరస్తా నుండి గేటు వరకు సెంట్రల్ లైటింగ్, వంద పడకల ఆసుపత్రి, మున్సిపాలిటీ ఏర్పాటు, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు స్టాచు నిర్మాణం చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో మహిళ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల, రెవెన్యూ డివిజన్, ఏసిపి కార్యాలయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన నాకే ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కడియం శ్రీహరికి ఓటు అడిగే హక్కులేదని విమర్శించారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతమయ్యో రోజులు దగ్గరలోని ఉన్నాయని అన్నారు.
ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు మాచర్ల గణేష్ గౌడ్, పెసరు సారయ్య, కనకం గణేష్, మారెపల్లి ప్రసాద్, ఆకారపు అశోక్, కుంభం కుమార్ తదితరులు పాల్గొన్నారు.